# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 306 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 12 ఫిబ్రవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## కుంభమేళాకు 140 ప్రత్యేక రైళ్లు



హైదరాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత ఉదయం): ప్రయాణికులకు సౌకర్యార్థం కుంభమేళా జరిగే ప్రదేశాలకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేకరైళ్లు నడిపామనికుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేకరైళ్లన్నీ 149శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని అధికారులు ప్రకటించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆయా రైళ్లలో సుమారు 1.30లక్షల మంది రిజర్వేషన్ చేసుకున్న గయా, దానాపూర్, పాట్నా, ఆజంఘడ్, ప్రయాగరాజ్, రక్సాల్, బనారస్, గోమతినగర్


..మిగతా 2లో

### కుంభమేళా నుంచి తిరిగొస్తూ..
## 8 మంది హైదరాబాద్ వాసులు మృతి



జబల్‌పుర్, ఫిబ్రవరి 11 (ప్రభాత ఉదయం): ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాకు వెళ్లిన కొందరు తెలుగు యాత్రికులు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పుర్‌లో జరిగిన ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ

..మిగతా 2లో




## ఏఐపై అంతర్జాతీయ కార్యాచరణ

### ప్రపంచ దేశాలన్నీ కలిసి రావాలి.. ఏఐ యాక్షన్ సదస్సులో ప్రధాని మోదీ



ప్యారిస్ ఫిబ్రవరి 11 (ప్రభాత ఉదయం): కృత్రిమ మేధస్సుపై అంతర్జాతీయ స్థాయిలో విధివిధానాలు, ప్రమాణాల రూపకల్పన దిశగా ప్రపంచ దేశాలు ఉమ్మడి కృషి చేయాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఏఐ నిర్వహణతో ముడిపడిన నైతిక నియమావళి, ఆ సాంకేతికతతో పొంచి ఉన్న ముప్పులను ఎదుర్కోవడంపై విలువైన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో 'ఏఐ యాక్షన్ సదస్సు'కు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి సహ-సారథ్యం వహిస్తూ ప్రధాని మోదీ ప్రసంగించారు. 'ఏఐ' సాంకేతికతను ప్రత్యేకించి గ్లోబల్ సౌత్‌లో ఉన్న దేశాలకు అందేలా చూడాలన్నారు. ఆర్థికంగా, సాంకేతికంగా, నైపుణ్యాలపరంగా, ఇంధనవనరుల పరంగా వెనుకంజలో ఉన్న ఆయా దేశాలకు దన్నుగా నిలవాలని భారత ప్రధాని కోరారు. 'మేం (భారత్) సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌ను అభివృద్ధి చేస్తున్నాం. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంలో ఈ కసరత్తు జరుగుతోంది. లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌ను మా దేశంలోని స్టార్టప్‌లు, పరిశోధకులకు చౌక ధరకు అందిస్తాం. మా దగ్గర ఉన్న విజ్ఞానాన్ని ప్రపంచ శ్రేయస్సు కోసం అందరితో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నాం' అని మోదీ వెల్లడించారు.

ఓపెన్ సోర్స్ AI వ్యవస్థలు కావాలి

మానవజాతి భవిష్యత్ నిర్మాణంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు మోదీ. ప్రస్తుతం యావత్ ప్రపంచం ఏఐ ఉషోదయాన్ని కళ్లారా చూస్తోందని పేర్కొన్నారు. ఈ

..మిగతా 2లో



### సీఎం రేవంత్‌తో
## మందకృష్ణ భేటీ

### ఎస్సీవర్గీకరణ నివేదికలో లోపాలున్నట్లు వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత ఉదయం): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యారు. వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని లోపాలు ఉన్నాయంటూ ఆయన సిఎం దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. 'సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు. ఇందులో రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం. అయితే, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి. నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం'అని మందకృష్ణ అన్నారు.

### ఇసుక అందుబాటులో
## ఉండేలా చూడాలి

### అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



హైదరాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత ఉదయం): రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా, ఇసుక అక్రమాల నిరోధంపై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణకు దిగింది. రాష్ట్రంలో ఇసుక లబ్ధిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మైనింగ్ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఆ స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు,

..మిగతా 2లో



### జేఈఈ మెయిన్ ఫలితాలు
## విడుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 (ప్రభాత ఉదయం): దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ మెయిన్ ఫలితాలు వచ్చేశాయి. సోమవారం మధ్యాహ్నం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టీఏ అధికారులు.. తాజాగా విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోరుతో ఫలితాలను విడుదల చేశారు. ఎన్‌ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు దేశ వ్యాప్తంగా జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకొనేందుకు అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 13,11,544 మంది రిజిస్టర్ చేసుకోగా.. 12,58,136మంది హాజరయ్యారు. ఈ ఫలితాల్లో 14 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు. వీరిలో ఏపీ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ, తెలంగాణ నుంచి

..మిగతా 2లో







# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**కో ఆర్డినేటర్ శివలీల**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి11(ప్రభాత ఉదయం)బాలల హక్కులు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కో ఆర్డినేటర్ శివలీల అన్నారు. మంగళవారం గద్వాల మండలం బస్రా చెరువు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బాలల హక్కులు , సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కో ఆర్డినేటర్ శివలీల మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుంచే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, దాని సాధనకు కృషి చేయాలన్నారు. 18 ఏళ్లలోపు బాలలకు సమస్యలు ఉంటే చైల్డ్ లైన్ నంబర్1098కు గానీ, డయల్ 100కు గానీ సమాచారం అందించాలని అన్నారు. అలాగే గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ప్రస్తుతం గ్రామం యొక్క స్పెషల్ ఆఫీసర్ చైర్మన్ గా ఉంటూ అంగన్వాడీ టీచర్ కన్వీనర్ గా ఉంటూ మిగతా 15 మంది సభ్యులతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కమిటీలోని సభ్యులందరూ బాల కార్మికులు, బాల్య వివాహాలు, బాలలపై జరుగుతున్న శారీరక , మానసిక వేధింపుల గురించి చర్చించడం జరుగుతుందన్నారు. అలాగే బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేరే విధంగా కృషి చేయాలన్నారు. బాలలకు రక్షణ మరియు సంరక్షణ కల్పించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బాలరక్ష భవన్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బాలల హక్కులు %-%వాటి పరిరక్షణపై విద్యార్థులకి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, బాలికలు చదువుల్లో ముందంజలో ఉండాలని హితవు పలికారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ సరాగిని, ఆర్డీఎస్ ఎన్జీవో ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి యశోద, స్కూల్ హెచ్ ఎం రవిశంకర్, అంగన్వాడీ టీచర్ సువర్ణ, ఆశా కార్యకర్త సుజాత, మహిళా సంఘ సభ్యులు వీరమ్మ, గౌసియా గ్రామ ప్రజలు మరియు బాలలు పాల్గొన్నారు.

# 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి11 (ప్రభాత ఉదయం)అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాకులారం గ్రామంలో గద్వాల్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. గద్వాల్ రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇటిక్యాల మండలం రావులచెర్వు గ్రామానికి చెందిన వీరేష్, రాజు అనే వ్యక్తులు మంగళవారం తెల్లవారుజామున బొలేరో వాహనంలో రేషన్ బియ్యాన్ని కాకులారం గ్రామంలో తరలిస్తున్న క్రమంలో పోలీసులు దాడులు నిర్వహించి పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. పీడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించి వీరేష్,రాజుల పై కేసు నమోదు చేసినట్లు వివరించారు. గద్వాల్ పరిసర ప్రాంతాల్లోని ప్రజల వద్ద నుంచి ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.



# పాఠశాలను సందర్శించిన ట్రైయినీ కలెక్టర్లు

గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 11(ప్రభాత ఉదయం) ధరూరు మండలంలోని జాంపల్లి గ్రామాన్ని మంగళవారం ట్రెయినీ ఐఏఎస్ లు సందర్శించారు. గ్రామంలో మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలను సందర్శించారు. ట్రెయినీ కలెక్టర్లు హెచ్ఎం రేవతితో మాట్లాడారు. పాఠశాల నిర్వహణ, విద్యా బోధన తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనం చేశారు. అంతకు ముందు ట్రెయినీ అధికారులను పాఠశాల విద్యార్థులు శాలువా, పూల మాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రేవతి, తదితరులు పాల్గొన్నారు

# ఏఐపై అంతర్జాతీయ కార్యాచరణ

మొదటి పేజీ తరువాయి...

శతాబ్దంలో మానవ సమాజపు కోడ్‌ను ఏఐ రాస్తోందని కితాబిచ్చారు. 'మిగతా సాంకేతికతల కంటే ఏఐ భిన్నమైంది. అనూహ్య వేగంతో ఇది వికసిస్తోంది. వేగంగా దీన్ని అందరూ అందిపుచ్చుకుంటున్నారు. దేశాల సరిహద్దులతో సంబంధం లేకుండా దీని వినియోగం జరుగుతోంది' అని మోదీ తెలిపారు. ఏఐ వల్ల రాజకీయ, ఆర్థిక, భద్రత, సామాజిక రంగాల్లో పెనుమార్పులు వస్తున్నాయని ప్రధాని చెప్పారు.

'ప్రపంచ ప్రజలకు సంబంధించిన ఆరోగ్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల పురోగతికి ఏఐ తోడ్పడుతుంది. ఇందుకోసం ప్రపంచ దేశాలు నిపుణులను, వనరులను సమకూర్చుకోవాలి. దేశాలన్నీ కలిసి విశ్వసనీయమైన, పారదర్శకమైన ఓపెన్ సోర్స్ ఏఐ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి' అని మోదీ పేర్కొన్నారు. ఏఐ వల్ల సైబర్ సెక్యూరిటీకి విఘాతం కలగకుండా, తప్పుడు సమాచార వ్యాప్తి జరగకుండా, డీప్ ఫేక్స్‌ను పర్యవేక్షించేలా యంత్రాంగాలను సిద్ధం చేసుకోవాలన్నారు.'ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయన్న ఆందోళన అక్కర్లేదు. సాంకేతికత వల్ల పనిచేసే తీరులో మార్పు వస్తుంది. కొత్త రకం ఉద్యోగాలు ఏర్పడతాయి. అంతే తప్ప పనిని కోల్పోవడం అనేది జరగదు' అని భారత ప్రధాని వ్యాఖ్యానించారు. ఏఐతో నడవనున్న భవిష్యత్తుకు అనుగుణంగా ప్రజలకు నైపుణ్యాలను నేర్పించడంపై ప్రపంచ దేశాలు శ్రద్ధపెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

అంతకుముందు ప్యారిస్ నగరంలోని విమానాశ్రయంలో భారత ప్రధాని మోదీకి ఫ్రాన్స్ సాయుధ దళాల శాఖ మంత్రి సెబాస్టియన్ లీకోర్ను స్వాగతం పలికారు. ప్రవాస భారతీయులు సైతం అక్కడికి చేరుకుని మోదీకి ఆప్యాయపూర్వక అభివాదాలు చేశారు.

# జేఈఈ మెయిన్ ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి...

బాని బ్రత ఉండటం విశేషం. జేఈఈ (మెయిన్) పేపర్ -2 (బీఆర్క్/బి ప్లానింగ్) ఫలితాలను తర్వాత ప్రకటించనున్నట్లు ఎన్టీఏ వెల్లడించింది. ఏప్రిల్ 1 నుంచి 8వ తేదీ వరకు జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలు జరుగుతాయి. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలు రాస్తుంటారు. ఈ రెండింటిలో ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులు కేటాయిస్తారు. ఆ తర్వాత సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లకు అనుగుణంగా మొత్తం 2.50లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు.

# జన సంద్రంగా మారిన నడిగడ్డ ఇలవేల్పు భక్తుల జమ్ములమ్మ ఆలయం

## నేటి నుంచి ప్రారంభం కానున్నా ఉత్సవాలు



కొలువుదీరిన శ్రీ జమ్ములమ్మ అమ్మవారు



దర్శనం కోసం వేలాదిగా తరలివచ్చిన భక్తులు



జనసంద్రంగా నడిగడ్డ ప్రజల ఇష్ట దైవం జములమ్మ జాతర ప్రారంభం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి11(ప్రభాత ఉదయం)నడిగడ్డ ప్రజల ఇలవేల్పు భక్తుల కొంగుబంగారంగా వెలుగోందుతున్న శ్రీజమ్ములమ్మ , పరశరామ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం మాఘ శుద్య పౌర్ణమి బుధవారం (ఫిబ్రవరి 12)నుంచి అంగరంగా వైభవంగా ప్రారంభంకానున్నాయి. శ్రీ జమ్ములమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం శ్రీజములమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. గర్భాలయంలో ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకొని భక్తులు పరవశించారు. జములమ్మ తల్లీ కరుణించవమ్మా.. కాపాడవమ్మా అంటూ మహిళల నామస్మరణ, పూనకాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. మన రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో క్షేత్రం కిక్కిరిసింది. తెల్లవారుజామున నుంచే భక్తుల రాక మొదలయ్యింది. ఉదయం నుంచి సాయం త్రం వరకు దాదాపు 40వేలకు మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ చైర్మన్ వెంకట్రాములు, ఈవో పురేందర్ తెలిపారు. ఆలయ గదులతో పాటు పరిసరాలలో షామియాలను వేసుకొని నైవేద్యాన్ని సిద్ధం చేసుకొని అమ్మవారికి సమర్పించారు. చీర, రవికతో పాటు వెండి పాదాలు, కడియాలు, బియ్యాన్ని అమ్మవారికి అర్పించి, మొక్కులు తీర్చుకున్నా రు. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేశారు. అమ్మవారి సన్నిధిలో కూర్చోవడానికి చలువ పందిర్లను ఏర్పాటు చేశారు. తెల్లవారుజామున నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్ములమ్మ ఆలయ పరిసర ప్రాంతాలలో గద్వాల పోలీసులు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు.

### జనసంద్రంగా మారిన జమ్ములమ్మ ఆలయం

నడిగడ్డ ఇలవేల్పు భక్తుల కోంగుబంగారంగా వెలుగోందుతున్న జమ్ములమ్మ ఆలయం నేటి మంగళవారం జనసంద్రంగా మారింది. ఉమ్మడి పాలమూరు జిల్లా, రాయచూరు, బెంగుళూరు, ముంబాయి,కర్నూల్, మొదలగు ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి జమ్ములమ్మ అమ్మ వారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచే వేల కొద్ది భక్తులు తరలిరావడంతో...... అమ్మవారి దర్శనానికి గంటలు పడి క్యూలైన్లో నిలబడి...దర్శించుకున్నారు. ఆలయ ముఖద్వారం నుంచి ఆలయం వరకు ఇసుకేస్తే కనపడనంతా భక్తజనం కనపడింది.

### పకడ్బందీగా పోలీసుల విధులు

జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు గద్వాల సిఐ టి.శ్రీను పర్యవేక్షణలో పోలీస్ సిబ్బందితో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భద్రత చర్యలు చేపట్టి ప్రధాన కూడళ్ళ గుండా తిరుగుతూ భద్రత చర్యలు చేపట్టారు. పోలీసులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ నియంత్రణలను పర్యవేక్షిస్తున్నారు. వాహనల రద్ధీ ఉదయం నుంచే క్రమేణ పెరిగిపోవడంతో... గద్వాల పట్టణం నుంచి జమ్ములమ్మా ఆలయానికి వాహనాల రాకపోకలు పెరుగసాగాయి. పోలీసు అధికారులు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా..... ఉదయం నుంచి రాత్రి వరకు తమ విధులు సమర్ధవంతంగా నిర్వహించడం అభినందనీయం. వేసవికాలం ప్రారంభం.... ఒక వైపు జనసందోహం... మరో వైపు పెరిగిన ఎండతీవ్రత ఇవ్వని లెక్కచేయకుండా మండుటెండలో పోలీసులు విధులు నిర్వహించారు.

### నేటి నుంచి గద్వాల పెద్ద జాతర....

జిల్లా కేంద్రంలోగల శ్రీ భూలక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు, శ్రీ జమ్ములమ్మ ఉత్సవాలు ఒకే సారి ప్రారంభంకానున్నాయి. శ్రీ జమ్ములమ్మ ఉత్సవాల సందర్భంగా వాహనాల రద్ది పెరగడంతో జిల్లా కేంద్రంలో ప్రధాన కూడళ్లలో, జాతర ప్రాంగణం లో ట్రాఫిక్ సమస్యలు అధిగమించడానికి, వాహనాల మార్గాలను మళ్లించడానికి పోలీసులు పక్కా ప్రణాళికలు రూపొందించారు. ప్రజలు జాతర ప్రాంగణం నుండి తిరిగి వెళ్లే వరకు పోలీస్ సిబ్బంది ఎలాంటి ట్రాఫిక్ సమస్య గాని, అవాంఛనీయ సంఘటనలు కానీ జరుగానీయకుండా పటిష్ట భద్రత చర్యలను పర్యవేక్షించారు.



# కుంభమేళాకు 140 ప్రత్యేక రైళ్లు

మొదటి పేజీ తరువాయి...

(లక్నో) ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్లివచ్చారని తెలిపారు. ఇవి కాకుండా ఇతర జోన్ల నుంచి మరో 39 ప్రత్యేక రైళ్లు దక్షిణ మధ్యరైల్వే జోన్ మీదుగా వెళ్లాయని పేర్కొన్నారు. కుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేకరైళ్లన్నీ 149శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని వెల్లడిరచారు. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవకుండా లక్నో, ప్రయాగరాజ్, న్యూఢల్లీ డివిజన్ కార్యాలయాల నుంచి సీనియర్ రైల్వే ఉన్నతాధికారులు యాత్రికుల రద్దీని పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. కాగా, ఆయా ప్రాంతాల్లో గంటల కొద్దీ ట్రాఫిక్‌జామ్ అవుతోందని, రైళ్లు ఎక్కడికక్కడ ఆగిపోయాయని సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం సరికాదని సీపీఆర్ఓ తెలిపారు. కుంభమేళాకు ప్రయాణికులు సజావుగా వెళ్లి వస్తున్నారని పేర్కొన్నారు.



# డబుల్ బెడ్రూమ్ లబ్దిదారులకు న్యాయం చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి11(ప్రభాత ఉదయం)లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్లు అందజేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గద్వాల పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ కు లక్కీ డిప్ సిస్టమ్ ద్వారా ఎంపిక చేసిన లబ్దిదారులకు ఇండ్లు అందజేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో గద్వాల మున్సిపాలిటి పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఎంపికలో గందరగోళం జరిగిందని వారికి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. వార్డు సభలలో అధికారికంగా ప్రజల ముందు లక్కీ డిప్ సిస్టం ద్వారా 771 మంది లబ్దిదారులను ఎంపిక చేశారని, ఇప్పటి వరకు లబ్దిదారులకు అందజేయలేదన్నారు. ఏదో కారణాలు చూపి అర్హులకు అందజేయాల్సిన డబుల్ బెడ్రూం ఇండ్లను రద్దు చేయకుండా చూడాలన్నారు. అలాగే అధికారులు తొలగించిన 84 మంది లబ్ధిదారులను క్షేత్ర స్థాయిలో విచారించి వారి పేర్లను మళ్ళీ ఎంపిక లిస్ట్ లో చేర్చాలని కోరారు. గతంలో అప్పటి మంత్రి డీకే అరుణ ఆధ్వర్యంలో దౌదర్పల్లి దర్గా దగ్గర పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను, గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాక్కోవడం జరిగిందని, 634 మంది లబ్ధిదారులు కోర్టును ఆశ్రయించారని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులు మేరకు ప్లాట్ లు పోగొట్టుకున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని రిజర్వుడు తీర్పు ఇచ్చారని, కాబట్టి వాటికి త్వరగా పరిష్కారం చూపాలని అన్నారు. సానుకూలంగా స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో విచారించి లబ్దిదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ అక్కల రమాదేవి ,బిజెపి సీనియర్ నాయకులు బండల వెంకట రాములు,దేవా దాస్, అనిల్ ,చిత్తారి కిరణ్,ఢిల్లీ వాలా క్రిష్ణ, దబ్బిలేటి నరసింహ,మోహన్ రెడ్డి ,పాండు, గాంజ సాయి,అసిఫ్, తదితరులు ఉన్నారు.

# కుంభమేళా నుంచి తిరిగొస్తూ.. 8 మంది హైదరాబాద్ వాసులు మృతి

మొదటి పేజీ తరువాయి...

చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తించారు. జబల్‌పుర్‌లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మినీ బస్సులో చిక్కుకున్న మరికొందరు యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి గురైన వాహనం నంబరు %ూ29 జె% 1525గా గుర్తించారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

### సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

రోడ్డు ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని.. గాయపడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

మొదటి పేజీ తరువాయి...

ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు. ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదా రులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబంధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచిం చారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేందర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజి శశాంక, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ప్రజలు

# సుఖశాంతులతో ఉండాలి: జిల్లా కలెక్టర్ సంతోష్



శ్రీ చెన్నకేశవ స్వామి కి పూజలు చేస్తున్న కలెక్టర్ సంతోష్



రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11(ప్రభాత ఉదయం) శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆశీస్సులతోసకాలంలో పంటలు పండి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆకాంక్షించారు. మంగళవారం గద్వాల కోటలో వెలసిన శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సాయంత్రం దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ విచారణ కర్త ప్రభాకర్ రావు, అర్చకులు జిల్లా కలెక్టర్ సంతోష్ కు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు స్వామివారి శేష వస్త్రాన్ని అందజేశారు. బ్రహ్మోత్సవాలు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ దేవాలయ నిర్వాహకులను ఆదేశించారు.

**రమణీయం స్వామివారి తెప్పోత్సవం..**

శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామిని గరుడ వాహనంలో ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపుగా మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో స్థానిక లింగం బావి లో ఎక్కువ ఉత్సవ కార్యక్రమానికి ఊరేగింపుగా బయలుదేరారు. అనంతరం అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి విగ్రహాలను తేప్పోత్సవ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వందలాది మంది భక్తులు లింగం బావి వద్దకు వచ్చి స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు.



మార్కండేయ నగర్‌లో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

## కుష్టువ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరు సహకరించాలి

బుద్వేల్, ఫిబ్రవరి11(ప్రభాత ఉదయం): కుష్టు వ్యాధి నిర్ధారణ, నిర్మూలన కు ప్రజలు సహకరిం చాలని శివరాంపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డీపీఎంఓ లింగ నాయక్, పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ అన్నారు. మైలార్దేవుపల్లి డివిజన్ మార్కండేయనగర్ ప్లాస్టిక్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు, స్థానికులకు మంగళవారం కుష్టు వ్యాధి పై అవగాహన కల్పించారు. స్పర్శ లేని మచ్చలు కుష్టు వ్యాధి కావచ్చనే అవగాహన కల్పించారు. మైక్రో బ్యాక్టీరియాలెప్రే అనే క్రిమి వల్ల వచ్చే కుష్టు వ్యాధి ఇతర అంటు వ్యాధులవంటిదేనని తెలిపారు. కుష్టు వ్యాధి నిర్ధారణ అయ్యాక చికిత్స క్రమం తప్పకుండ తీసుకుంటే ఏ దశలో ఉన్న పూర్తిగా నయం అవుతుందన్నారు. బహుళ ఎ ఔషధ చికిత్సలో పూర్తిగా నివారణ పొంది, సామాజిక జీవనం గడపవచ్చన్నారు. మందులను ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. శరీరంపై పాలి పోయిన, ఎరుపు లేదా రాగి వర్ణం గల స్పర్శలేని మచ్చలుంటే మీ ఇంటి వద్దకు వచ్చి సర్వే నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తలకు చెప్పి వ్యాధి నిర్ధారణలో సహకరించాలన్నారు. చేయి చేయి కలిపి కుష్టు వ్యాధి రహిత సమాజానికి చేయుత నిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ మంగ, స్థానికులు పాల్గొన్నారు.



పండిత్ దీన్ దయాల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయకు నివాళ్లు అర్పించిన బిజెపి నాయకులు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 11(ప్రభాత ఉదయం) భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమం అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సులిగా వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా సెక్రెటరీ కొమురయ్య పాల్గొని ప్రసంగించారు.సంఘ్ ప్రచారక్ అయిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ భారత రాజకీయ రంగంలో 1937 నుంచి 1968 వరకు క్రియాశీలకంగా ఉన్నారు. జాతీయ స్థాయిలో సర్వతోముఖ నాయకుడిగా ఆయన ఆవిర్భవించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడెం సుధాకర్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయకుమార్, అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్, కిరణ్ చారి , ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు ఎం నరసింహ ,అశోక్, బర్ల మల్లారెడ్డి, జయానంద్ రెడ్డి, జగన్ ,శశికాంత్ శర్మ, శేఖర్ ,పొట్ట హరినాథ్ ,రాజు పైల్వాన్ ,ఉమా విజయ్ రావత్, గురుప్రీత్ సింగ్, సంతోష్, శివ రాజ్ గౌడ్, బి సతీష్, ఎస్ శ్రీనివాస్, సందీప్ ,ఎస్ అశోక్, ఎల్ వెంకటేష్ ,రాము, పి సుధాకర్ రెడ్డి కాడమ్ నర్సింగ్, శేఖర్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

**ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య**


రాజేంద్రనగర్, ఫిబ్రవరి 11(ప్రభాత ఉదయం) హిమాచల్ ప్రదేశ్, మనాలి లోని అటల్ బిహారీ వాజ్ పేయ్ ఇన్సి ట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అలైడ్ స్పోర్ట్స్ లో జరిగిన నేషనల్ సర్వీస్ స్కీమ్ - నేషనల్ అడ్వెంచర్ క్యాంప్- 2024 లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఎనిమిది కళాశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. 2024 నవంబర్ 15 - 24 తేదీల మధ్య 10 రోజులపాటు ఈ క్యాంపు జరిగింది. ఈ అడ్వెంచర్ క్యాంప్ లో భాగంగా రాక్ క్లయింబింగ్, రివర్ క్రాసింగ్, ట్రెక్కింగ్ తదితర అంశాల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ, సామర్థ్యాలను చాటారు. అందుకుగాను వారందరికీ ప్రతిభా పురస్కార పత్రాలని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. ఈ సందర్భంగా ఈ అడ్వెంచర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు మంగళవారం పరిపాలన భవనంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య ని కలిశారు. ఉపకులపతి విద్యార్థినీ, విద్యార్థులని అభినందించారు. విద్యతో పాటు క్రీడలలో కూడా విద్యార్థినీ, విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సి.హెచ్ వేణుగోపాల రెడ్డి, సైఫాబాద్ కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీ చల్లా పాల్గొన్నారు.

## విద్యార్థులకు సబ్జెక్ట్ మేళా ఎంతో దోహదపడుతుంది

**ఆదర్శ పాఠశాల చైర్మన్ జ్యోతి**



గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11(ప్రభాత ఉదయం)విద్యార్థుల్లో ఆలోచనలు, సృజనాత్మకతను పెంపొందించడంతోపాటు వినూత్న బోధన చేపట్టేందుకు సబ్జెక్ట్ మేళా ఎంతో దోహపడుతుందని యర్సన్ దొడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జ్యోతి, ప్రధానోపాద్యాయుడు చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి రాము అన్నారు. కేటిదొడ్డి మండలం యర్సన్ దొడ్డి యూపీఎస్ పాఠశాలలో ఇంచార్జ్ హెచ్ఎం చంద్రశేఖర్ అధ్యక్షతన మంగళవారం ఎంపీఎఫ్ , మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సబ్జెక్ట్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాము మాట్లాడుతూ... పిల్లలకు నేర్పిస్తే ఏదైనా నేర్చుకోగలరని, పిల్లలలో సృజనాత్మకత మరియు నైపుణ్యాలు కలిగి ఉంటారు అని అన్నారు. ఈ సబ్జెక్టు మేళాలో తెలుగు, గణితం, సామాన్య శాస్త్రము, ఇంగ్లీషు సబ్జెక్టుల వారీగా మూడో తరగతి నుండి ఏడవ తరగతి వరకు పిల్లలు వివిధ రకాలైన టీఎల్ఎం మెటీరియాలను ప్రదర్శించి వాటి గురించి వివరించడం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జ్యోతి మాట్లాడుతూ సబ్జెక్టు మేళా కార్యక్రమాల ద్వారా పిల్లలలో ఆలోచన శక్తి పెంచుతుందన్నారు. అదే విధంగా ఈ సబ్జెక్టు మేళా కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు హాజరై ప్రదర్శించిన మెటీరియల్ తల్లిదండ్రులు కూడా తిలకించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పిఎఫ్ సభ్యులు రాజు, ఎంపీఎఫ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సాయికుమార్, మండల ఇంచార్జ్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## నేడు హిమాయత్ సాగర్, కిస్మత్ పూర్‌లలో విద్యుత్ సరఫరాల అంతరాయం

బండ్లగూడ, ఫిబ్రవరి 11(ప్రభాత ఉదయం) హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో బుధవారం మధ్యాహ్నం 12:30 నుండి 2 గంటల వరకు పీరం చెరువు విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పీరమ్ చెరువు, ఆనంది అపార్ట్మెంట్, గిరిదారి అపార్ట్మెంట్స్, ఎంపైర్ డెల్టా విల్లాస్, షాదన్ కాలేజ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బి అమర్ సింగ్ తెలిపారు. ఈ విద్యుత్తు అంతరాయానికి వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

**కిస్మత్పూర్ లో...**

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్ ల నిమిత్తం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజు తెలిపారు. బుధవారం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు డాన్ బోస్కో విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మీ చల్ కాలనీ, వినాయక నగర్, డీడీ కాలనీ, కాళీ మందిర్, ఎన్ ఎఫ్ సి కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్, అరుణోదయ నగర్, సంధ్యా నగర్, జి ఆర్ నగర్, మాచన్నపల్లి ఎంక్లేవ్, బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆరె మైసమ్మ ప్రధాన రహదారి, కాళికా నగర్, ఎన్ఎఫ్సి నగర్, మల్లికార్జున నగర్, ఆదర్శనగర్ రోడ్ నెంబర్ 1 నుండి 5, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రీ నగర్, వికాస్ నగర్, యాదవ మిత్ర కాలనీ, ద్వారకా నగర్, శిరిడి సాయిబాబా కాలనీ, ప్రశాంత్ కాలనీ, ప్రశాంత్ నగర్, భారతీ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

## మా అన్న డెత్ సర్టిఫికెట్ ఇప్పించండి సారూ

బుద్వేల్, ఫిబ్రవరి11(ప్రభాత ఉదయం) : తన అన్న మరణ ధృవీకరణ పత్రం కోసం ఓ వ్యక్తి జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం చుట్టు చెప్పులరిగేల తిరుగుతున్న అధికారులు కనికరించడంలేదు. దీంతో ఆయన ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రభాత ఉదయం ని సంప్రదించాడు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. హైదర్ గూడ ప్రాంతానికి చెందిన తిమ్మగల్ల రత్నయ్య, తిమ్మగల్ల లత లు భార్యభర్తలు. వారికి ఒక పాప. ఇద్దరు కుమారులు ఉన్నారు. తిమ్మగల్ల లత క్యాన్సర్ తో బాధపడుతు నగరంలోని ఎంఎన్ జే క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంది. ఆమె 2024 జులై లో మరణించింది. అందుకు గాను ఆమె డెత్ సర్టిఫికేట్ వారి కుటుంబ సభ్యులు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం నుంచి తీసుకున్నారు. ఆ తర్వాత లత భర్త తిమ్మగల్ల రత్నయ్య కూడా స్టమక్ క్యాన్సర్ తో బాధపడుతు ఎంఎన్ జే క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాడు. ఆయన 2024 నవంబరు 7వ తేదీన మరణించాడు. రత్నయ్య కు సంబంధించిన డెత్ సర్టిఫికెట్ కావాలని ఆయన తమ్ముడు టి.విజయకుమార్ 2024 డిసెంబరు 14వ తేదీన రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. అయితే అధికారులు అయనకుతమ అన్న డెత్ సర్టిఫికెట్ ను ఇవ్వడం లేదు. ఎంఎన్ జే క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మరణించినట్లు వారి చేత రాయించుకుని దానిపై ఆసుపత్రి స్టాంప్ వేయించుకొని రావాలని కోరుతున్నారు. అయితే ఆసుపత్రి వారు రాసిచ్చిన పేపర్ ఉంది కానీ అందులో స్టాంప్ లేదు. దీం తో రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు డెత్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదు. విజయ్ కుమార్ ఆసుపత్రి కి వెళ్లి అడిగితే మా ఆసుపత్రిలో రత్నయ్య చికిత్స తీసుకున్నట్లు రాసిచ్చాం కదా ఇం కేం కావాలని ఎదురు ప్రశ్నిస్తున్నారు. ఇరు కార్యాలయ అధికారుల మధ్య విజయ్ కుమార్ నలిగి పోతున్నాడు. రెక్కాడితే గానీ డొక్కాడని తమకు కార్యాలయాల చుట్టు తిరగలేక ఇబ్బందిగా మారిందని, రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు కనికరించి తమ అన్న డెత్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరుతున్నాడు. అవసరమైతే హైదర్ గూడ లో విచారణ చేయాలన్నారు.



బండి ప్రతాప్ రెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న కుటుంబ సభ్యులు, స్థానికులు



బండి ప్రతాప్ రెడ్డి చిత్ర పటం వద్ద ఆయన కూతురు ఝాన్సీ రెడ్డి

## ప్రేమావతిపేట్‌లో బీజేపీ నాయకుడు

# బండి ప్రతాప్ రెడ్డి జయంతి

బుద్వేల్, ఫిబ్రవరి11(ప్రభాత ఉదయం): బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ప్రేమావతిపేట్ నివాసి, దివంగత బండి ప్రతాప్ రెడ్డి 81వ జయంతి వేడుకలను ప్రేమావతిపేట్ లో మంగళవారం నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా, బీజేపీ కౌన్సిలర్ గా, బీజేపీ రాష్ట్ర నాయకుడుగా బండి ప్రతాప్ రెడ్డి సేవలను అందించారు. కరోనా తో 2021 లో బండి ప్రతాప్ రెడ్డి తో పాటు ఆయన భార్య బండి ప్రేమీల మరణించారు. కుటుంబ సభ్యులు, స్థానికులు మంగళవారం బండి ప్రతాప్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

**దేశం పట్ల, ధర్మం పట్ల చిత్తశుద్ధితో పనిచేసిన బండి ప్రతాపరెడ్డి :**

బండి ప్రతాపరెడ్డి దేశం అన్న, ధర్మం అన్న ఎంతో ప్రేమించేవారు. ఆయన భారతదేశం కోసం ప్రాణాలర్పించిన ప్రతి ఒక్కరి జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహించి దేశభక్తిని చాటుకున్న వారిలో ముందున్నారని చెప్పవచ్చు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజున వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి ప్రేమావతి పేట్ సర్దార్ వల్లభాయ్ పటేల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌరవించి సన్మానించేవారు.

**బీజేపీ నుంచి మొదటి కౌన్సిలర్ ఆయనే :**

1978లో ఏర్పడిన రాజేంద్రనగర్ మున్సిపాలిటీకి 17వ వార్డు నుంచి బీజేపీ తరఫున పోటీ చేసి గెలుపొందిన మొదటి కౌన్సిలర్ ఆయనే. రాజేంద్ర నగర్ మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ పార్టీ కోసం ఆయన ఎంతగానో కృషి చేశారు. మంగళవారం జరిగిన బండి ప్రతాపరెడ్డి జయంతి కార్యక్రమంలో స్థానిక పెద్దలు బండి ముకుంద రెడ్డి, బండి వెంకటరెడ్డి , దుంబాల ఉమా రెడ్డి, దుంబాల ఝాన్సీ రెడ్డి, భారతమ్మ, రుక్కమ్మ, శివారెడ్డి, సుగుణ చంద్, టి సురేష్ ముదిరాజ్ తదితరుల పాల్గొన్నారు.





శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న యువత.. వ్యవసాయం గురించి యువతకు అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

# యువత వ్యవసాయంకి రావాలి

**జిల్లా యువజన శాఖ అధికారి కోటా నాయక్**

**స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్**

శంషాబాద్, ఫిబ్రవరి 11 (ప్రభాత ఉదయం): స్వామివివేకానంద సేవా బృందం మై భారత్ ఆధ్వర్యంలో మంగళవారం ఒక రోజు వ్యవసాయ శిక్షణ కార్యక్రమం శంషాబాద్ మండల గండిగూడ వద్ద గల బాటీ అగ్రి ఫార్మ్ లో నిర్వహించారు . ఇట్టి శిక్షణ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ సికింద్రాబాద్ పీజీ కాలేజ్ లోని మాస్టర్ అఫ్ సోషల్ వర్క్ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం లో జిల్లా యువజన, క్రీడా సర్వీసులు శాఖ అధికారి కోటా నాయక్ విచ్చేసి మాట్లాడారు. యువత వ్యవసాయం వైపు అడుగులు వెయ్యలని స్వయం ఉపాధి కొరకు వ్యవసాయ రంగంలో అనేక అవకాశలు ఉన్నాయి అని తెలిపారు. సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం లో పండించే పంటలకు మార్కెట్ లో మంచి లాభాలు ఉన్నాయన్నారు . యువత పుట్టగొడుగులు, చేపల పెంపకం, నాటుకోళ్ల పెంపకం ద్వారా మంచి ఉపాధి పొందొచ్చు అని కేంద్ర ప్రభుత్వం కూడా యువతకు వ్యవసాయంలో మంచి అవకాశలు ఇస్తుంది అని కోరారు.అనంతరం శిక్షణ లో పాల్గొన్న విద్యార్థులకి సర్టిఫికెట్ లు అందజేశారు.కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు బంకట్ లాల్, రాజశేఖర్, సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ లెక్చరర్ డా. శంకర్, సేవా బృందం సభ్యులు దుర్గాప్రసాద్, లక్ష్మి నరసింహ,అజయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





ప్రేమావతిపేట్ పార్కులో స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## ప్రేమావతిపేట్ పార్కు సుందరీకరణ, నిర్వాహణ కోసం రూ. 14లక్షలు మంజూరు

బుద్వేల్, ఫిబ్రవరి11(ప్రభాత ఉదయం):ప్రేమావతిపేట్ పార్కును స్థానికులకు ఉపయోగకరం గా, అహ్లాద కరంగా మార్చాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులను కోరారు. రూ. 14లక్షలతో పార్కు సుందరీకరణ, సంవత్సరం పాటు నిర్వహణ తో కూడిన అగ్రిమెంటు వచ్చినందున గ్రేటర్ హార్టికల్చర్ విభాగం అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పార్కును అభివృద్ధి చేయాలన్నారు. గ్రేటర్ అర్బన్ బయోడైవర్సిటీ విభాగం అధికారి అశోక్ పర్యవేక్షణలో ఈ పనులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

# ఎంపిటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాణపై జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్..



సమావేశంలో పాల్గొన్న అధికారులు

## జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతుల నిర్వహణ

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి11(ప్రభాత ఉదయం)రాబోవు ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ట్రైనర్ లతో శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని హితవు పలికారు. ఈ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకుఅనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలని అన్నారు.ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో, నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా, పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి పూర్తి అవకాశం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించినా వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడానికి అతడితో పాటు ప్రతిపాదకుడు,మరో వ్యక్తి కలిపి గరిష్టంగా ముగ్గురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలో ప్రవేశం కల్పించాలన్నారు. అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనని ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని,ప్రతి అంశాన్ని అధికారికంగా పూర్తిగా పరిశీలించిన తరువాతే ఉపసంహరణకు అనుమతించాలని ఆదేశించారు. సమయపాలన కచ్చితంగా పాటించాలని,ఎన్నికలు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించి,పోలింగ్,కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను పూర్తి క్రమబద్ధంగా,నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ్ రావు, జెడ్పీ డిప్యూటీ సీఈఓ నాగేంద్రం, రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్ల అభివృద్ధికి అంచనాలు రూపొందించండి:

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11(ప్రభాత ఉదయం) హైబ్రిడ్ యన్యూటి మోడల్ ప్రోగ్రాం (%నాూవీ%) కింద జిల్లా కేంద్రం నుంచి హైవే రోడ్డు, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి, గ్రామ పంచాయతీ నుంచి మండల కేంద్రానికి రోడ్డు అభివృద్ధి కి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ తో కలిసి రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్లు లేని గ్రామాలకు బి.టి రోడ్లు వేయించడం, ఉన్న రోడ్లను మరింత అభివృద్ధి పరచేందుకు హైబ్రిడ్ యాన్యూటి మోడల్ ప్రోగ్రాం రూపొందించడం జరిగిందన్నారు. 15 సంవత్సరాల పాటు నిర్వహణతో కూడిన రోడ్ల అభివృద్ధికి వనపర్తి జిల్లా నుంచి సైతం ప్రతిపాదనలు పంపాల్సి ఉన్నందున ప్రాముఖ్యానుసారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఆర్ అండ్ బి కింద వనపర్తి కొత్తకోట రోడ్డు ను కొత్తకోట వరకు నాలుగు వరసల రోడ్డు, వనపర్తి నుంచి వయ బిజినేపల్లి మీదుగా జడ్చర్ల రోడ్డు ను నాలుగా వరసల రోడ్డు గా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పెట్టాలని సూచించారు. అదేవిధంగా వనపర్తి పెబ్బేరు రోడ్డు, రాజనగరం నుంచి పెద్దమందడి ఉన్న రోడ్డు ను రెండు వరసల రొడ్డుగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మిగిలిన రోడ్లను సైతం అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి గ్రామ పంచాయతీ నుండి మండలానికి బి.టి రోడ్డు అనుసంధానం లేని పెబ్బేరు మండలం రాంపూర్ నుంచి రామమ్మ పేట, కనిమెట్ట నుంచి పాత జంగమాయపల్లి వరకు 7.30 కి.మీ రొడ్డును బి.టి. గా మార్చేందుకు ప్రతిపాదన లు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల నుండి మండల కేంద్రాలకు ఉన్న రోడ్లను మరింత మెరుగు పరచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రంజిత్ గంగ్వార్, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్య నాయక్, పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, డీ. ఈ లు సీతారామ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలను అరికట్టండి

### ఆర్. డి.ఎస్ సమన్వయ కర్త హరికృష్ణ

కొత్తకోట, ఫిబ్రవరి 11(ప్రభాత ఉదయం) బాల్యంలోనే తల్లిదండ్రులు ఆడపిల్లలకు చేస్తున్న వివాహాలను అరికట్టాలని ఆర్.డి.ఎస్ సమన్వయ కర్త హరికృష్ణ అన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో యాక్సెస్ టు జస్టిస్ వారు మంగళవారం మధనపురం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో బాల్యవివాహాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హరికృష్ణ మాట్లాడుతూ..దేశంలో బాలబాలికలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చెయ్యడం ఎక్కువ అవుతున్న పరిణామంలో ఇళ్లలో ఎక్కువ మంది అమ్మాయిలు ఉంటే వారికి పెళ్లిలు తొందరగా చేస్తే కుటుంబ భారం కూడా తగ్గుతుంది అని భావించి తల్లిదండ్రులు చిన్న వయసులోనే అమ్మాయిలకు బాల్యవివాహాలు చేస్తున్నారని, అలా చేస్తే అమ్మాయి చిన్న వయస్సులోనే గర్భం దాల్చడం వల్ల వారి ఆరోగ్యం మీద చాలా ప్రభావం చూపుతుందని పుట్టబోయే పిల్లలకు కూడా చేడు ప్రభావం ఉంటుందని చెప్పారు. జీవితంలో ఎలాంటి పరిస్థితులు వచ్చిన ఆ సమస్యలకి తట్టుకుని మంచిగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని అన్నారు. ఒక వేళ ఎవరైనా చట్టవ్యతిరేకంగా బాల్యవివాలు చేసినా, బాలకార్మికులుగా పనిలో ఉంచినట్లు అయితే వెంటనే యాక్సిస్ టు జస్టిస్ వారికి కానీ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, లేదా 112,వారికి కానీ, డయల్ 100, పోలీస్ వారికి కానీ, అంగన్వాడి టీచర్ కి తెలుపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధనపురం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిలెట్టి, ఆర్. డి.ఎస్. మధనపురం ఇంచార్జి రజినీకాంత్, మహిళా సంక్షేమ శాఖ జెండర్ స్పెషలిస్ట్ శ్రీ వాని, సలోమీ సుదర్శన్ రావు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

# చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్‌ను పరామర్శించిన జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు

మొయినాబాద్, ఫిబ్రవరి 11(ప్రభాత ఉదయం) చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి హనుమంతరావు లు పరామర్శించారు.సౌందర్య రాజన్ ను కలిసి ఆరోగ్య పరిస్థితిని శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు.దాడి ఘటనను అడిగి తెలుసుకున్నారు.దేవుని పేరు, రాముని పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని ఎమ్మెల్సీ డాక్టర్ మహేందర్ రెడ్డి అన్నారు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు.రంగరాజన్ పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా మంత్రి శ్రీధర్ బాబు ఖండిస్తున్నామన్నారు.రాముని పేరు పై దాడులు చేస్తే సహించేది లేదన్నారు.నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారు.రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదఎన్నారు.చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచమని ఆదేశిస్తామన్నారు.

# చిలుకూరు బాలాజీ అర్చకులు శ్రీ రంగరాజన్‌పై దాడిని ఖండిస్తున్నాం

### శ్రీ వైష్ణవ ఆగమ సంప్రదాయ సేవా సమితి (శ్వాస్) సమన్వయకర్త బోరవెల్లి పవన్ కుమార్



గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11(ప్రభాత ఉదయం) చిలుకూరు దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీమాన్ రంగరాజన్ పైన ఫిబ్రవరి 7వ తేదీన జరిగిన దాడి చాలా అమానుషమైనది ధర్మ పరిరక్షకుల పై జరిగిన దాడులను ప్రతిఘటిస్తున్నామని వైష్ణవ ఆగమ సంప్రదాయ సేవా సమితి (శ్వాస్) సమన్వయకర్త బోరవెల్లి పవన్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... శ్రీరామరాజ్యం స్థాపిస్తానంటూ వీర రాఘవరెడ్డి , మిలిటెంట్లు ధర్మం న్యాయం కొరకు పాటుపడే ఇలాంటి అర్చకులపై దాడి చేయడం చాలా దారుణమని వీటిని ఎవరు కూడా హర్షించరన్నారు. శ్రీ రంగరాజన్ తన ప్రవచనాలతో ఎంతోమంది భక్తులను చైతన్య పరుస్తున్నారని, సన్మార్గంలో నడిపిస్తున్నారన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భక్తుడి పైన యావత్ హిందూ సమాజం పై ఉందన్నారు . ఈ హేయమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని (శ్వాస్) శ్రీ వైష్ణవ ఆగమ సంప్రదాయ సేవా సమితి జోగులాంబ గద్వాల జిల్లా సమన్వయకర్త బోరవెల్లి పవన్ తెలిపారు.



వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి నీ సన్మానించి ఆహ్వాన పత్రం అందజేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు



కొత్తకోట మున్సిపల్ కమిషనర్ ను ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ

### శ్రీకృష్ణ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి

# జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నీ ఆహ్వానించిన ఆలయ కమిటీ

కొత్తకోట, ఫిబ్రవరి 11(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణం కేంద్రంలో అంగరంవైభవంగా రూపుదిద్దుకున్న శ్రీకృష్ణ మందిరం ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కొరకు శ్రీకృష్ణ కమిటీ సభ్యులు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ని ఆయన ఛాంబర్ లో కలిసి ఆహ్వానించారు. అందుకు జిల్లాకలెక్టర్ సానుకూలంగా స్పందించారని శ్రీకృష్ణ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కొత్తకోట మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ సిబ్బందిని ఈనెల 13,14,15 తేదీలలో శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టాపన కొరకు హాజరు కావలసిందిగా శ్రీకృష్ణ కమిటీ సభ్యులు కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు సిద్ధంగ ఉండాలి

### మండల బిజెపి అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య.




శంషాబాద్, ఫిబ్రవరి 11( ప్రభాత ఉదయం) స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసి విజయం సాధించేందుకు భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉన్నదని శంషాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు పెద్ద తూప్రా మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు సర్పంచ్ ఎన్నికలు ఏవి ముందు నిర్వహించిన ఎదుర్కోవడానికి తమ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో తప్పుల మీద తప్పులు చేస్తూ ప్రజా ఆగ్రహానికి గురైందని అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సర్పంచు ఎంపిటీసీ, జెడ్పిటీసీ ఏ స్థానానికి ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవు అని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి అత్యధిక స్థానాలను గెలుచుకొని జడ్పిటిసి స్థానాన్ని కూడా కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో కిషన్ రెడ్డి. బండి సంజయ్. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతంగా తయారైందని ప్రజలు కూడా కాంగ్రెస్. టిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చిటికెల వెంకటయ్య పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# రైతు భరోసాతో రైతు పక్షం ప్రభుత్వం

### కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి



కొత్తకోట, ఫిబ్రవరి 11 (ప్రభాత ఉదయం)రైతు భరోసా తో రైతు పక్షం ప్రభుత్వం అని నిరూపించుకుందని కాంగ్రెస్ కిసాన్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ... పంట పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్న వనపర్తి జిల్లా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రెండు ఎకరాలు సాగు భూమి ఉన్న రైతుల ఖాతాల్లోనూ పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం జమ చేసిందన్నారు.యాసంగి -2024-25 పంట సీజన్లో రైతు భరోసా పథకం కింద రెండు ఎకరాల లోపు రైతులకు వనపర్తి జిల్లాకు చెందిన రైతులు కు రూ.34,కోట్ల 40 లక్షల 23 వేల 950 రూపాయలు నిధులు ప్రభత్వం అందజేసి 68,587 మంది రైతులకు ఆధార్ కార్డును బ్యాంకు అకౌంట్లకు అనుసంధానం చేసి దశలవారీగా ప్రభుత్వం రైతుల ఖాతాలోకి రైతు భరోసా జమ చేయడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆలయ అభివృద్ధి కోసం విరాళం అందచేత

కొత్తకోట, ఫిబ్రవరి 11(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానము ఆలయ దినదినాభివృద్ధి చూసి ధ్యానమందిరంలో నిరంతరంగా కొనసాగుతున్న కోటిలింగాల ప్రతిష్ట కోసం దాతలు విరాళాలు అందజేయడానికి ముందుకు వస్తున్నారు. కొత్తకోట మండల మాజి వైస్ యం.పి.పి వడ్డెశ్రీనివాసులు, మణెమ్మ దంపతులు, పిల్లలు కార్తీక్ ,శివ , తేజ 27116/- రూపాయలు విరాళం అందజేశారు. మన ప్రాంతంలో వెలసి దినదినాభివృద్ధి చెందుతున్న ప్రముఖ శివాలయం అబివృద్ధిలో పాలుపంచుకోవడం చాల సంతోషంగా ఉందని ఇది నా అదృష్టం అని శ్రీనివాసులు అన్నారు.

# శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి 1,80, వేల రూపాయలు విరాళం అందజేసిన మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి దంపతులు

కొత్తకోట, ఫిబ్రవరి 11(ప్రభాత ఉదయం) శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ట కొత్తకోట పట్టణంలో ఈనెల 13 నుండి 15 వరకు శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా యాదవులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవానికి మాజీ ఎంపీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి దంపతులు 1.80.000/- రూపాయలు%ళి% ఒక లక్ష 80 వేల రూపాయలు శ్రీకృష్ణ పరమాత్మ పంచలోహ విగ్రహం వెండి వస్తువులకు) ఆలయ కమిటీ సభ్యులకు ఆలయ అభివృద్ధికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు ప్రవీణ్ , జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, మాజీ జెడ్పిటిసి విశ్వేశ్వర్, సత్యం యాదవ్, రాములు యాదవ్, అద్వానీ శీను, టీవీ9 శీను, బాలకొండయ్య, తిమ్మన్న, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ యాదవ్, శివన్న చిన్న తిమ్మన్న, కురువన్న, ఆలయ కమిటీ సభ్యులు, యాదవులు, పాల్గొన్నారు.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608